VAARTHA 30 AUG 2010

# గొప్ప పరిపాలనాదక్షుడు పివి : రోశయ్య

ప్రభాతవార్త, సిటీబ్యూరో : హైదరాబాద్, ఆగస్టు 29 : దేశానికి విశిష్టసేవలు అందించిన పరిపాలనదక్షుడు, గొప్ప సాహితీ వేత్త మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు అని రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కొనియాడారు. పివి నర్సింహారావు ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఇందిరాగాంధీ పర్యావరణ అవార్డుగ్రహీత సద్గురు వాసుదేవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పివి కేవలం ప్రధానిగానే కాకుండా గొప్ప సాహితీ వేత్తగా విశిష్ట సేవలందించారన్నారు. ప్రధానిగా సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తూనే విశ్వనాథ సత్యనారాయణ రచించిన వేయిపగడల గ్రంథాన్ని సాహ్రాఫన్ పేరుతో హిందీలోకి అనువధించి తన సాహిత్యాభినాన్ని చాటుకున్నారని అన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితులలో దేశానికి సమర్థవంతంగా పరిపాలించిన గొప్ప పరిపాలనాదక్షుడు పివి అని సిఎం కొనియాడారు. వనాలను పంచుతూ వన



సద్గురు వాసు దేవ్‌ను సన్మానిస్తున్న ముఖ్యమంత్రి రోశయ్య

మూలికల ఔన్నత్యాన్ని చాటిచెప్పారన్నారు. ప్రకృతి ప్రేమికుడు సద్గురు వాసుదేవ్ అని కొనియాడారు.

సన్మానగ్రహీత, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు వాసుదేవ్ మాట్లాడుతూ గతంలో పర్యావరణాన్ని పూజించడం మన సంస్కృతిలో భాగంగా ఉండేదన్నారు. మానవతా దృక్పథంతో పర్యావరణం మనలో భాగంగానే చూసేవాళ్లమన్నారు. ఆధునిక సంస్కృతిలో పర్యావరణంపై ప్రేమ తగ్గడంతో ప్రస్తుతం పర్యావరణంపై ఎక్కువగా మాట్లాడుతున్నామని దాని గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ కిరణ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించగా కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ వివిఎస్ రమాదేవి, మాజీ పార్లమెంట్ సభ్యుడు పివి రాజేశ్వర్‌రావు, హనుమాన్ చౌదరి తదితరులు పాల్గొని ప్రసంగించారు.